RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై: 24 గురువారం సంపుటి: 29 సంచిక: 169



2లో

## ఘనంగా ఘటాభిషేకం శాకంబరి మహోత్సవాలు

- పాల్గొన్న ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

## పనిచేసే తెలుగుదేశం ప్రభుత్వంను ఆదరించాలి




అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 23): ప్రజలు పనిచేసే తెలుగుదేశం ప్రభుత్వం ను ఆదరించాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉన్న భవిత సెంటర్లో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు,అందులకు పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఎంత లోటు బడ్జెట్ లో ఉన్న సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని కానీ వైసీపీ నాయకులు తమపై బురద జల్లే కార్యక్రమం చేపట్టారని, 6 సూపర్ సిక్స్ హామీలలో ఇప్పటికే నాలుగు హామీలను అమలు చేశామని త్వరలోనే మిగతావి పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, ఎంఈఓ రాందాస్ నాయక్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## బీ చర్లోపల్లె లో...

# కుక్కలు బాబోయ్ కుక్కలు..!




అగ్ని న్యూస్ పెద్దారవీడు(జూలై 23):

మండలం లోని బి చర్లోపల్లె గ్రామంలో కుక్కలు ఎప్పుడు ఎటు వైపు నుండి వచ్చి కరుస్తాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. గ్రామంలో కుక్కలు ఒకే రోజు 10 మందిని ఒకే కుక్క కాటు వేయడంతో దోర్నాల లో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటు బాధితులతో వారి ఆర్తనాదాలతో నిండిపోయింది. గ్రామంలోని ఓ కుక్క రోడ్డు వెంబడి ఎవరు ఉంటే వారిని తీవ్రంగా కరిచింది. అంతే కాకుండా సాయంకాలం ఆడుకుంటున్న పిల్లల పై దాడి చేయడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. అదే కుక్క స్వైర విహారం చేసి అయిదు నిమిషాల వ్యవధిలో10 మందిని కాటు వేయడంతో ఒక్కసారిగా గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. కుక్క కాటుకు దోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రం క్షతగాత్రులు, వారి బంధువులతో నిండిపోయింది. 2లో

# మాదిగ జాతి తిరగబడే రోజులు దగ్గర పడ్డాయి



- ఎమ్మెల్యే తాటిపర్తి పై విరుచుకు పడుతున్న టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు

అగ్ని న్యూస్,పెద్దారవీడు (జులై 23):దళితునిగా ఎమ్మెల్యే టికెట్ తో గెలిచి 5 మండలాల్లో ఒక్క దళితుడైన నాయకుడిని చేసావా.. ఎలక్షన్లకు ముందు పేదలకు నిరంతరం భోజనం అన్నావ్ ... ప్రతి గ్రామానికి సొంత నిధులతో తాగునీటి బోర్ వేయించడం నా బాధ్యత అన్నావ్ ... తీరా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చెప్పిన మాటలన్నీ నీటి మాటలై.. నోటికి వచ్చినట్టు మాటలు మాట్లాడుతూ పబ్బం గడుపుతున్నావు. ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య పై ఎర్ర గొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర రావు అనవసరంగా నోరుపారేసుకుంటూ, అబద్ధం మాటలతో మీ నాయకుడి మెప్పు పొందాలని ఉద్దేశంతో నోటికి వచ్చిన మాటలుమాట్లాడితే ఇక ఊరుకోము,వర్లరామయ్య రాజకీయ అనుభవం ఎంత,మీ రాజకీయ అనుభవం ఎంత..? తెలుగుదేశం పార్టీలో మాదిగల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తిని విమర్శించే సాయి నీది కాదు.. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడడం నేర్చుకో ఆకాశం మీద ఉమ్మి వేస్తే నీ ముఖం మీదనే పడతాదని తెలుసుకొని మసులుకోవాలని లేదా రాష్ట్రంలో ఉన్న మాదిగ జాతి అంతా నీపై తీరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయనీ వారు హెచ్చరించారు. మీ పార్టీ అధ్యక్షులు జగన్ అసెంబ్లీలో అవహేళనగా కండవల మారుస్తావా అని నిన్ను మాట్లాడితే ఎందుకు నువ్వు మౌనంగా ఉన్నావు నీళ్లు లేని పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టు పూర్తయినట్టు ప్రారంభోత్సవం చేస్తుంటే ఎందుకు నువ్వు మౌనంగా ఉన్నావు. ఇటీవల మా నాయకుడు గూడూరి ఎరిక్షన్ బాబు నియోజకవర్గ అభివృద్ధికై కోట్ల నిధులు ప్రభుత్వం నుండి తీసుకొచ్చి అభివృద్ధి 2లో

## ఘనంగా ఘటాభిషేకం శాకంబరి మహోత్సవాలు

మొదటి పేజీ తరువాయి ...



అగ్నిన్యూస్,త్రిపురాంతకం(జూలై 23): బుధవారం త్రిపురాంతక క్షేత్రంలో ఘటాబిషేకం, శాకాంబరి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ఆషాడ మాస పసుపు కుంకుమ సారెను త్రిపురాంతకంలోనే స్వామి వారి విడిధి ఇంటి నుండి మేళతాలలతో ఊరేగింపుగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ పార్వతి త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర ఆలయం వద్దకు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు.ఘటాభిషేకం శాకంబరీ అలంకారణ మహోత్సవాల్లో ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.ఆయనకు ఆలయ అర్చకులు విశ్వ నారాయణ శాస్త్రి, కార్యనిర్వాహణాధికారి అనిల్ కుమార్ ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.ఈ మహోత్సవాలువేద వాయిద్యాల నడుమ వేద పండితుల చేత అంగ రంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కలశాలతో ఘటాభిషేకం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, త్రిపురాంతకం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస రెడ్డి,మండల నాయకులు, కార్యకర్తలు,భక్తులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీ చర్లోపల్లె లో... కుక్కలు బాబోయ్ కుక్కలు..!

మొదటి పేజీ తరువాయి ...

అయితే కుక్కల బెడద నివారించాల్సిన పంచాయతి అధికారులు పట్టి పట్టినట్టు వివరించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### గ్రామస్తుల ఆవేదన...!

ప్రతిరోజూ చిన్న పిల్లలు ఆరు బయట ఆడుకుంటుండగా కుక్కలు దాడులు చేయడంతో కుక్కల దాటికి భయభ్రాంతులవుతున్న గ్రామ ప్రజలు కర్రలు చేతపట్టుకుని తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన చెందుతున్నారు. వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి కుక్కల బెడద నివారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మాదిగ జాతి తిరగబడే రోజులు దగ్గర పడ్డాయి

మొదటి పేజీ తరువాయి ...

కార్యక్రమాలు చేస్తుంటే నీవు అవాకులు, చవాకులు మాట్లాడడం సరికాదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ నాయకులు బలుసు పాటి దానం, ఉప్పలపాటి ఆనంద్, మాజీ సర్పంచ్ కటికల ఎర్రయ్య, లింగాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## కూటమి పాలన పట్ల ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు



– తెదేపా ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,త్రిపురాంతకం(జులై 23):మండలంలోని దివిపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుపాల్గొన్నారు. సుపరిపాలన లో భాగంగా ఏడాది పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వాసవి విద్యానికేతన్ లో చంద్రశేఖర్ ఆజాద్, తిలక్ జయంతి వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై23): పట్టణంలో వాసవి విద్యానికేతన్ లో చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రంగయ్య మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో వీరులు ప్రాణాలు త్యాగం చేశారని, అందులో చంద్రశేఖర్ ఆజాద్ 15 సంవత్సరాలు కూడా నిండని అతిపిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం సంసిద్ధమయ్యారని అన్నారు. అలాగే 24 ఏళ్ల ప్రాయంలో స్వాతంత్ర సమరంలో ఆహుతి అయ్యేవరకు పోరాటం చేశారని కొనియాడారు.బాలగంగాధర తిలక్ కూడా స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్య కర్తగా నిలబడ్డారని భారత జాతీయ ఉద్యమ పితగా పేర్కొంటారని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూల పురుషుడని ఈయనను లోకమాన్య అని బిరుదు ఉందని భావిస్తారనే విషయాన్ని తెలిసి విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపి మీరు కూడా బాగా చదువుకొని దేశం కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ రంజిత్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి






అగ్నిన్యూస్,పొదిలి(జూలై23):విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం విశ్వనాధపురం లోని ఆల్ఫా స్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయులకు ఆల్ఫా స్కూల్ యాజమాన్యం మాదకద్రవ్యాల పై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాల విషయంలో దూరం పాటించాలని లేకపోతే జీవితాలు నాశనమైతాయని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని అన్ని రంగాలలో రాణించాలని ఎస్ఐ వి.వేమన విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా ఈ అవగాహన కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లును ఆల్ఫా స్కూల్ యాజమాన్యం శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వి వేమన, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థి త్రిబుల్ ఐటీ సీటు సాధించడం మండలానికి గర్వకారణం



**- ఎంఇఓ పి.ఆంజనేయులు**

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై23): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగొండపాలెం నందు దివ్యాంగ విద్యార్థి అయిన షేక్ షా బీర్ బాష త్రిబుల్ ఐటీ నూజివీడలో సీటు వచ్చినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు.నాగరాణి అధ్యక్షతన జరిగిన అభినందన కార్యక్రమంలో ఎర్రగొండపాలెం విద్యాశాఖాదికారి అయిన పి.ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై ,ప్రకాశం జిల్లాలోనే ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన స్కూల్ జడ్పీహెచ్ఎస్ వై పాలెం. సిబ్బందిని, షాబిర్ బాషాను తల్లి తండ్రులకు అభినందనలు తెలిపారు.ఇలాంటి ఘనత సాధించడం మండలానికి గర్వకారణం అని.ఇతన్ని స్ఫూర్తిగా తీసుకొని అందరూ ముందుకెళ్లాలని కోరారు. వరొక అతిథి జిల్లా ఐ .ఈ .కోఆర్డినేటర్ నాగేంద్ర నాయక్ వి మాట్లాడుతూ షాబిర్ బాషా జిల్లా దివ్యాంగ విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని మంచిగా చదివి తల్లిదండ్రులకు గౌరవం తేవాలని పిలుపు నిచ్చారు.ఎంఇఓ, జిల్లా కోఆర్డినేటర్,హెచ్ యం. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సాదిక్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ త్రిబుల్ ఐటీ లో సీటు వచ్చిన అబ్బాయిని, వారి తల్లిని ఘనంగా సన్మానించారు. త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించి నందుకుగాను పాఠశాల ఉపాధ్యాయుడైన టి . వీరాచారి ఆ విదార్థిని అభినందిస్తూ 1000 రూపాయలు బహుమతిగా అందజేశారు.



# రైతులు విత్తన శుద్ధి చేసి నాట్లు వేయాలి

**- వ్యవసాయ అధికారిణి కే. నీరజ**

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై23): మండలంలోని వీరభద్రాపురం, మొగుళ్లపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి ప్రస్తుతం సాగు చేస్తున్న వంగ తోట, పత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి మండల వ్యవసాయ అధికారి కె. నీరజ మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి పడుతున్న వర్షాలకు రైతులు నాటుకునే విత్తనాలు తప్పక విత్తన శుద్ధి చేసుకోవాలని, కంది పంటకు కంచ పంటగా జొన్నలు నాటు కోవాలని, గులాబీ రంగు పురుగులు రాకుండా లింగాకర్షణ బుట్టలు పెట్టి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామ సభ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి పి.ఆది రెడ్డి, ఉద్యాన వన పంటలకు సంబంధించి ప్రభుత్వ పథకాలు వివరించారు.వంగతోటలో రసం పీల్చు పురుగుల ఉధృతి తెలుసుకోవడానికి పసుపు రంగు, నీలపు రంగు జిగురు అట్టలు వాడాలని సాగుచేసిన ప్రతి పంటను ఈ.పంట నమోదు చేసుకోవాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సెరికల్చర్ టి ఏ ప్రసన్న, ఏ ఈ ఓ టి. పొట్టయ్య,డి.ధనేశ్వర్ నాయక్, ఆర్ ఎస్ కే సిబ్బందులు డి.పార్వతి బాయ్ (వి ఏ ఏ), డి. శాంతి బాయ్ (వి ఏ ఏ) రైతులు పాల్గొనారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి



**- ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎర్రయ్య**

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై23): మే నెలలో జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన జీతభత్యాలను రెండు నెలల నుండి అందక ఉపాధ్యాయులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారనీ కావున ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా వారికి జీతభత్యాలను వెంటనే చెల్లించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు కే ఎర్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం మార్కాపురం మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం అమ్మవారి పల్లి, శివరాంపురం, కొండేపల్లి, మాల్యవంతునిపాడు, భూపతి పల్లి, బొందలపాడు, మిట్టమీదిపల్లి తిప్పాయపాలెం, చింతగుంట కొత్తపల్లి,కోలభీమునిపాడు, జమ్మనపల్లి గ్రామాలను సందర్శించి ఉపాధ్యాయులచే సంఘంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడమైనది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల యొక్క సమస్యలను సేకరించారు. అందులో భాగంగా ఉపాధ్యాయులకు స్పాట్ వాల్యూషన్ నందు చెల్లించవలసిన రెన్యూనరేషన్ చెల్లించాలని ఉన్నత పాఠశాలలో రిలీవర్ లేక ఇబ్బంది పడుతున్న సబ్జెక్ట్ టీచర్లను పిఎస్ హెచ్ఎంలుగా ఉన్న వారిని తాత్కాలికంగా అయినా డిప్యూటేషన్ వేసి పదవ తరగతి విద్యార్థులకు బోధనలో ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని గత ప్రభుత్వంలో అదనపు తరగతుల నిర్మాణంలో నిలిచిపోయిన వాటిని సత్వరమే పూర్తి చేయాలని కోరారు. విద్యార్థులకు సరైన వసతులను కల్పించాలని అప్గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలో మోడల్ ప్రాథమిక పాఠశాలకు మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ పక్షాన ప్రభుత్వాన్ని కోరడమైనదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు తూంపాటి వెంకటరమణ,జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె యూసఫ్ షరీఫ్, జిల్లా కౌన్సిలర్ పి అల్లూరయ్య, జిల్లా కార్యదర్శి అక్కల నారాయణ, మండల శాఖ గౌరవాధ్యక్షులు కేటి రమేష్ లు పాల్గొన్నారు.

## మోడిఫైడ్ సైలెన్సర్లు కలిగిన రెండు బైక్ లకు చెక్ పెట్టిన ఎస్ఐ



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై23): మండల కేంద్రము రాచర్ల లో మోడిఫైడ్ సైలెన్సర్ కలిగిన ద్విచక్ర వాహనాలు గ్రామంలో తిరుగుతూ సౌండ్ పొల్యూషన్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూన్న నేపద్యంలో ద్విచక్ర వాహనాలను రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు అదుపులోకి తీసుకొని సీజ్ చేశారు.ఎవరైనా మోడిఫైడ్ సైలెన్సర్లతో తిరుగుతూ విపరీతమైన శబ్దాలు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ద్విచక్ర వాహనదారులను హెచ్చరించారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తనని నేరుగా సంప్రదించ వచ్చని ప్రజలకు సూచించారు...

## సర్టిఫైడ్ ట్రైనర్ గా మహమ్మద్ ఖాసీం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం,(జూలై23):ఇంపాక్ట్ ఫౌండేషన్ నిర్వహించిన ట్రెయిన్ ది ట్రైనర్ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నివాసి షేక్ మహమ్మద్ ఖాసిం సర్టిఫైడ్ ట్రైనర్ గా ఎంపికై ఘనంగా సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ కార్యక్రమం హైదరాబాద్ లోని సోమాజిగూడలో ఉన్న కత్రియా హొటల్లో ప్రముఖ మోటివేషన్ స్పీకర్,సైకాలజిస్ట్ ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు నేతృత్వంలో బుధవారం ఘనంగా జరిగింది.ఈ శిక్షణలో ఒక వ్యక్తి తన సామర్థ్యాన్ని ఉపయోగించి సామాన్య స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగడం ఎలా అనే విషయాలపై ట్రైనింగ్ ఇచ్చారు.ఈ శిక్షణలో పాల్గొన్న షేక్ మహమ్మద్ ఖాసిం ఉత్తమ శిక్షకునిగా గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఖాసింకు విశ్వనాథం చేతులు మీదంగా సర్టిఫికెట్ అందుకున్నాడు. మహమ్మద్ ఖాసిం మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ పొందడం నా జీవితంలో ఒక గొప్ప మైలు రాయి నా ప్రాంతంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కళాశాలల్లో ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రటరీ సుధీర్ బంధంరావురి,సీనియర్ మెంటర్లు,ఇంపాక్ట్ ట్రైనింగ్ టీం సభ్యులు పాల్గొన్నారు.



## సూదనగుంట, తుమ్మగుంటలో పొలం పిలుస్తుంది

అగ్నిన్యూస్,పొదిలి(జులై23): మండలంలోని సూదనగుంట తుమ్మగుంట రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ లో వేసినటువంటి పంటలకు తప్పనిసరిగా అందరూ క్రాఫ్ ఇన్సూరెన్స్ సంబంధించి రైతు వాటాగా కందికి పంటకి ఎకరాకి 430, సజ్జ 156, వరి పంటకు 860 చెల్లించవలసిందిగా మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. పొదిలి మండలం కుంచేపల్లి గ్రామంలో కృషి విజ్ఞానం కేంద్రం వారు సామూహిక ప్రధమ శ్రేణి ప్రదర్శన క్షేత్రం ద్వారా ఎల్ఆర్ జి-52 కంది విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకానికి సంబంధించి వెబ్ ల్యాండ్ నందు మీ ఖాతాకీ ఆధార్ అనుసంధానం జరగని రైతులు మీ దగ్గర లోని సచివాలయంలో గానీ లేదా మీ సేవా కేంద్రం నందు సంప్రదించి తప్పనిసరిగా అనుసందించు కోవాలని ఆయన రైతులని కోరడం జరిగింది. అదేవిధంగా అన్ని రైతు సేవా కేంద్రాలలో అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ అర్హుల జాబితా అందుబాటులో ఉంచడం జరిగిందని ఆ జాబితా లో మీ యొక్క పేరు ఉందో లేదో కూడా చూడవచ్చునని తెలిపారు. ఇంకా వివరాలు తెలుసు కొనుటకు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి సలహాలు పొందగలరని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, గ్రామ ఉద్యానవన సహాయకురాలు శ్రీలేఖ, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా విత్తనాలు, పురుగు మందులు పంపిణీ



అగ్నిన్యూస్,పొదిలి(జులై23): మండలంలోని కుంచెపల్లి గ్రామంలో రైతులకు సామూహిక ప్రదర్శన క్షేత్రాలు పథకం క్రింద 100 ఎకరాలలో ఎల్ ఆర్ జి 52 ( అమరావతి) అను వికంది రకం విత్తనాలు, 13.0.45 నీటిలో కరుగు ఎరువు, ఏమామెట్టిన్ బెంజోయేట్, పురుగు మందులను రైతులకు ఉచితంగా కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి వారి ఆధ్వర్యంలో టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ద్వారా రైతులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ,డాక్టర్. టి. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎల్ ఆర్ జి 52 అను కంది రకం పంట కాలం 160-170 రోజులు, ఎకరాకి 5-6 క్వింటలు దిగుబడి వస్తుందనీ ఎండు తెగులుని కొంతవరకు తట్టు కుంటుంది అని తెలిపారు. కంది పంట లో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆయా గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# హరిహర వీరమల్లు సినిమా అఖండ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై23): జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు పొదిలి నందు జనసేన పార్టీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జనసైనికులు, వీరమహిళలలతో నేడు రిలీజ్ అవుతున్న జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమా అఖండ విజయం సాధించాలని శ్రావణి ఎస్టేట్స్ లోని శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను ఏర్పాటు చేయడం జరిగింది. మార్కాపురం నియోజకవర్గంలో మార్కాపురం పట్టణం, పొదిలి మండలంలో హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. అలాగే సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చే సినిమాని వీక్షించి ప్రేక్షకులు ఆదరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి, పొదిలి మార్కెట్ యార్డు డైరెక్టర్ ఐనగంటి శైలజ, మర్రిపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు మారిశెట్టి చంద్రశేఖర్,పొదిలి మండలం మోటార్ బైక్ యూనియన్ ప్రెసిడెంట్ యుద్ధం శ్రీను, జనసేన వీర మహిళ ఆకుపాటి తిరుపతమ్మ, జనసైనికులు పాల్గొన్నారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పాఠశాలకు ఛార్జింగ్ బల్బుల విరాళం



అగ్నిన్యూస్,త్రిపురాంతకం(జూలై 23):మండల కేంద్రంలో బుధవారం సీఐ జి.అసాన్,ఎస్ఐ శివ బసవరాజు లు త్రిపురాంతకంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ కు చార్జింగ్ లైట్లు విరాళంగా అందజేశారు.గతంలో వారు సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమంలో విద్యుత్తు కోతల సమయంలో చార్జింగ్ బల్బులు కావాలని ప్రిన్సిపాల్ అడగగా స్పందించి విద్యార్థులు చదువు సజావుగా కొనసాగించడానికి పాఠశాలకు 6 చార్జింగ్ బల్బులను బుధవారం సీఐ,ఎస్ఐ లు కలిసి ప్రిన్సిపల్ కు అందజేయడం జరిగింది.

## నాయుడుపల్లి,పెద్దయాచవరంలో పొలం పిలుస్తుంది



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై23): మండలంలోని నాయుడు పల్లి ,పెద్ద యాచవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పడిన వర్షాలకు పొలాలు పదునైనందున మెట్ట పంటలు కంది, మినుము సాగు చేసుకోవాలని అని సూచించారు. ప్రధాన పంటగా కందిని అంతర పంటగా మినుముని సాగు చేసుకోవాలని తెలియజేశారు. వాణిజ్య పరమైన పంటలు మిరప ,పొగాకు సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకోవాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము అందించిన టువంటి కిసాన్ డ్రోన్ పథకాన్ని రైతులకు వివరించారు. ప్రభుత్వం వారు 80 శాతం సబ్సిడీతో మండలానికి ఒక డ్రోన్ ని గ్రూప్ సభ్యులకు అవకాశం కల్పించారు. డ్రోన్ వలన రైతుల తమ పంటలకు పురుగు మందులను పిచికారి చేసుకోవడానికి వీలవుతుందని తెలిపారు. కౌలు రైతులకు సిసిఆర్సి కార్డ్స్, ఖరీఫ్ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఈ పంట నమోదు గురించి రైతులకి అవగాహన కల్పించారు. ఈ పంట నమోదు చేయించుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం నుంచి క్రాప్ఇన్సూరెన్స్ పొందడానికి, పండించిన పంటను అమ్ముకోవడం కొరకు ఈ పంట నమోదు ఉపయోగపడుతుందని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయుడుపల్లి, పెదయాచవరం వి ఏ ఏ లు ముని కాశయ్య , గురవయ్య ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య స్కూల్ లో స్మార్ట్ లివింగ్ గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై23): విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం స్మార్ట్ లివింగ్ గ్రీన్ ఇండియా మిషన్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రిన్సిపాల్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న గ్లోబల్ వార్మింగ్ పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలకు సమాధానం మొక్కలు నాటడమేనని, ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్క నాటి దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో పచ్చదనం పట్ల ప్రేమను నాటాలని జీవావరణంలో మానవుడు భాగమని గుర్తు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటి స్థానిక వీధుల్లో పర్యావరణ పరిరక్షణ పై ప్రజలలో చైతన్యం కలిగించేలా నిర్వహించిన ర్యాలీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ మీద ఉన్న బాధ్యతను తెలియజేసింది. పచ్చదనం పరిరక్షించండి భవిష్యత్తును కాపాడండి పర్యావరణం మనకు సంపద వంటి నినాదాలతో ర్యాలీ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్ఐ సురేంద్ర, కోఆర్డినేటర్ వీరాంజనేయులు, డీన్ శ్రీనివాసులు, ఏవో కృష్ణారెడ్డిలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)